ఉద్యమవార్తలు

# కోవిడ్-19 - సామాజిక కార్యక్రమాలు

ప్రకాశం

### యు.టి.యఫ్ ప్రకాశం జిల్లా శాఖ
### కోవిడ్ – 19, సహాయక కార్యక్రమాలు

కరోనాను ఎదుర్కొనేందుకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన లాక్‌డౌన్ నేపథ్యంలో ఒంగోలులోని గుర్రం జాషువా కాలనీలోని పేదలకు ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.యఫ్) ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తేది.30.04. 2020న రూ.20,000/-లు విలువ చేసే బియ్యం, నూనె, పప్పులు 112 కుటుంబాలకు పంపిణీ చేయడమైనది. బయటకు రాకుండా, ఇళ్ళలోనే ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో యు.టి.యఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు యస్.రవి, గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, జిల్లా కార్యదర్శులు యన్.చిన్నస్వామి, జి.ఉమామహేశ్వరి, యన్.వెంకటేశ్వరరావు, కుటుంబ సంక్షేమ పథక కోశాధికారి యం.శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యానాయకులు హరిబాబు, బ్రహ్మయ్య, నరసింహారావు గార్లు పాల్గొన్నారు.



### యు.టి.యఫ్ జిల్లా శాఖ

మిత్రులారా, కరోనాను ఎదుర్కోనేందుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన లాకౌట్ నేపధ్యంలో యు.టి.యఫ్ ప్రకాశం జిల్లాకేంద్రం ఆధ్వర్యంలో తేది.15.04.2020న రు.10000/-లు విలువగల పారిశుధ్య కార్మికులకు 1000 మాస్కులు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లోని పోలీసులకు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. మాస్కులు ధరించడం ద్వారా, సాని టైజర్లు ద్వారా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో యు.టి.యఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా అధ్యక్షులు యస్.రవి, జిల్లా గౌరవాధ్యక్షులు డి.వీరాంజ నేయులు, జిల్లా కార్యదర్శులు యన్.చిన్నస్వామి, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, ఉపాధ్యాయులు హరిబాబు, రామారావు గార్లు పాల్గొన్నారు.

### ఒంగోలు రూరల్ శాఖ

ఒంగోలు (రూరల్) మండల శాఖ ఆధ్వర్యంలో ఒంగోలు నుండి అగ్రహారం వెళ్ళే దారిలో దత్తాత్రేయ కాలనీలోని 131 నిరుపేద కుటుంబాలకు మొత్తం రు.30,000 విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. యు.టి.యఫ్ ప్రధాన సూత్రాలలో ఒకటైన సామాజిక స్పృహలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని జిల్లా అధ్యక్షులు యస్.రవిగారు అన్నారు. మండల శాఖ అధ్యక్షులు యస్.వి.రంగారెడ్డి గారు మాట్లాడుతూ కరోనా మహమ్మారి పట్ల జాగ్రత్త వహించాలి, సోషల్ డిస్టెన్స్ పాటించాలని తగు జాగ్రత్తలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి టి.వి.ఆర్ సుబ్బారావు గారు మాట్లాడుతూ ఈ సేవాకార్యమ్రానికి ఆర్థిక సహాయం చేసిన మండలంలోని, ఇతర మండలాల ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యన్.చిన్న స్వామి, మండల సహాధ్యక్షులు దార్ల శ్రీనివాసులు, కోశాధికారి యం.వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు ఝన్సీ లక్ష్మీబాయి, సీనియర్ నాయకులు సిహెచ్.చెంచు పున్నయ్య మొదలగు వారు పాల్గొన్నారు.




### టంగుటూరు మండల శాఖ

యు.టి.యఫ్ టంగుటూరు మండల శాఖ ఆధ్వర్యంలో తేది.02.05.2020న పంచాయితీ కార్మికులకు 85మందికి, యస్టీ కాలనీ వాసులకు 75మందికి నిత్యావసర సరుకులు అందిచండం జరిగింది. ఈ కార్యక్రమాన్ని టంగుటూరు యస్.ఐ, సీనియర్ నాయకులు డి.శ్రీధర్‌బాబు గార్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు పి.రాజసులోచన, మండల నాయకులు సత్యసుధాకర్, పూర్ణశ్రీ, సురేష్, మస్తాన్, సుందర్ రాజు, చంద్రమౌళి, శ్రీను ఇతర మండల నాయకులు నరసింహారావు, యం.రమేష్, కె.రమేష్ గార్లు పాల్గొన్నారు. పత్రికా విలేఖర్లకు 10మందికి నిత్యావసర సరుకులతోపాటు మాస్కులు, శానిటైజర్లు, గ్లౌజు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విరాళాలు అందించిన ప్రతిఒక్క టీచరుకి ధన్యవాధాలు.



## కొత్తపట్నం మండల శాఖ

తేది.16.04.2020న కొత్తపట్నం మండలంలోని అల్లూరు ఆర్.ఆర్.కాలనీలో నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంచడమైనది. విరాళాల మొత్తం రు.39,840/- లను ఒక్కొక్క కుటుంబానికి రు.240/- చొప్పున 166కుటుంబాలకు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు గారు ప్రారంభించిరి. కరోనా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియ జేశారు. కొత్తపట్నం యస్.ఐ శ్రీనివాసరావుగారు విచ్చేసి యు.టి.యఫ్ చేస్తున్న సేవాకార్యక్రమాలను అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యస్.రవి, జిల్లా కోశాధికారి కె.లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శి యన్.చిన్నస్వామి, మండల ప్రధానకార్యదర్శి కె.హనుమంతరావు, యు.టి.యఫ్ నాయకులు యస్.వి.కొండారెడ్డి, యం.రాఘవరావు, టి.రాఘవరావు, షేక్.కరీం, సి.ఐ.టి.యు ప్రజాసంఘాల నాయకులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.



## నాగులుప్పలపాడు మండల శాఖ

నాగులుప్పలపాడు మండల యు.టి.యఫ్ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పుగుండూరు, రాపర్ల, అమ్మనబ్రోలు గ్రామాలలో సుమారు 100కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధానకార్యదర్శి వై.వి.ఆర్, బి.శేషగిరి, డి.జనార్ధన్, యన్.మదన్ మోహన్, బి.బాబు, ఎ.వి.సుబ్రహ్మణ్యం, బోయిడి ఆంజనేయులు, ఎం.ఆనందరావు, యన్.శ్రీనివాసులు గార్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 42మంది టీచర్లు 38వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.



## చీమకుర్తి మండల శాఖ

లాక్‌డౌన్ సందర్భంగా ఉపాధి కోల్పోయిన గిరిజనులు అయిన పేదలకు ఆదివారం ఉదయం 9గం॥లకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చీమకుర్తి మండల శాఖ తరుపున రేషన్, నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. స్థలం హిమగిరి కాలనీ (యానాది కాలనీ), చీమకుర్తి. ఈ కార్యక్రమంనకు సహకరించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాము. 20బస్తాల బియ్యం ఇచ్చిన షేక్.ఖయ్యూమ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాం.

చీమకుర్తి పరిధిలోని నామగిరి కాలనీలో యు.టి.యఫ్ చీమకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నవారు.మండల గౌరవాధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్, అధ్యక్షులు యన్.ప్రసాదరావు, ప్రధానకార్యదర్శి సిహెచ్.శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, పి.రమేష్‌కుమార్, షేక్.శిలార్, యన్.హరిప్రసాద రావు, జి.వెంకటేశ్వర్లు, డి.పుల్లయ్య, బి.శ్రీనివాసరావు, యన్.పి.వెంకటేశ్వర్లు, పి.వెంకట్రావు, ఆంజనేయులు, షేక్.ఖయ్యాం గార్లు పాల్గొన్నారు.



## మద్దిపాడు మండల శాఖ

కరోనా వైరస్ ప్రభావంతో (లాక్ డౌన్) వల్ల ఉపాధి కోల్పోయిన పేదలకు సహాయం అందించుటకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించిన మద్దిపాడు మండలంలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు యు.టి.యఫ్ మద్దిపాడు మండల శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ రోజు మద్దిపాడు గ్రామంలోని 30కుటుంబాలు మరియు లింగంగుంట గ్రామంలోని 80కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశాము.ఈ కార్యక్రంలో మద్దిపాడు యం.ఇ.ఒ ఆంజనేయులుచ, మండల బాధ్యులు, కు.సం.ప కోశాధికారి యం.శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. మంచి మనస్సుతో స్పందించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అందరికీ మరియు పంపిణీ కార్యక్రమంలో కూడా భాగస్వాములై విజవంతం చేసిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు.



## సంతనూతల పాడు మండల శాఖ

యు.టి.యఫ్ యస్.యన్.పాడు మండల శాఖ లాక్‌డౌన్ నేపథ్యంలో పనులులేక ఇబ్బందులు పడుతున్న పేదలకు యు.టి.యఫ్ సామాజి స్పృహలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపట్టింది. తేది.23.04.2020 యన్.యన్ పాడు

మండల శాఖ ఆధ్వర్యంలో యస్.యన్.పాడులోని యస్సీ, యస్టీ కాలనీలలోని 200కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రు.300/-లు చొప్పున మొత్తం 60000రూపాయలు విలువగల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడమైనది. జిల్లా అధ్యక్షులు యస్.రవి మాట్లాడతూ ప్రతిఒక్కరు మాస్కులు ధరించాలని, సోషల్ డిస్టెన్స్ పాటించి కరోనా సోకకుండా జాగ్రత్త వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, కు.సం.ప కోశాధికారి శ్రీనివాసులురెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. తమవంతు విరాళాలు ఇచ్చి సహకరించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు.



## అద్దంకి మండల శాఖ

అద్దంకి మండల యు.టి.యఫ్ ఆధ్వర్యంలో సింగరకొండ పాలెంలో ఉన్నటువంటి యస్.టి.కాలనీలో ఉన్న 70కుటుంబాలకు ఈ రోజు బియ్యం, నూనె, కందిపప్పు, సబ్బు, ఉల్లిపాయలు, 5రకాల కూరగాయలు అద్దంకి మండల తాసిల్దార్ సీతారామయ్యగారి చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగినది. ఎమ్మార్వో గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా భౌతిక దూరం పాటించాలని ప్రతి రెండు గంటలకు ఒకసారి చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అని ఎవరు ఇళ్ళనుండి బయటకు వెళ్ళవద్దని సామాజిక బాధ్యత పాటించాలని ఎమ్మార్వో తెలియజేశారు. యు.టి.యఫ్ అద్దంకి మండల శాఖ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందించ దగ్గ విషయమని ఎమ్మార్వో గారు కొనియాడారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సి.ఐ.టి.యు గంగయ్య, యు.టి.యఫ్ జిల్లా కార్యదర్శి ఎం.సర్వేశ్వరరావు, యు.టి.యఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగన్నాథం, బాబురావు, బి.చంద్రశేఖర్, బి.పూర్ణచంద్రరావు, కె.గంగాధర్, రామారావు, సోమేపల్లి హనుమంతరావు, శ్రీధర్, రాజశేఖర్, సిహెచ్ శ్రీనివాసరావు, ఎస్.కె.మస్తాన్ వలి, పీర్ సాహెబ్, ఆత్మలింగం, యల్.చంద్రశేఖర్, ఇ.సుధాకర్, బి.సిహెచ్.అంకారావు తదితరులు పాల్గొన్నారు.



## కొరిశపాడు మండల శాఖ

కరోనా వైరస్ కారణంగా లాక్‌డౌన్ వలన పనులు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు యు.టి.యఫ్ కొరిశపాడు శాఖ ఆధ్వర్యంలో తేది.28.04.2020న నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు ఆసంఘ బాధ్యులు తెలిపారు. మేదరమెట్లలోని యస్టీ కాలనీ, బైపాస్ కాలనీ, బెరాకో చర్చి సెంటర్, సోమవరప్పాడు కాలనీ, తిమ్మనపాలెం లోని బీహార్ ప్రాంతీయులు 90 కుటుంబాలకు మంగళవారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాన్ని తొలుత యు.టి.యఫ్ జిల్లా కార్యదర్శి యం.సర్వేశ్వరరావు, అధ్యక్షులు టి.ప్రసాదు, కార్యదర్శి పి.ఏడుకొండలు, కు.సం.ప జిల్లా డైరెక్టర్ పి.హరిబాబు, యల్.వెంకటేశ్వరరెడ్డి, బి.శ్రీను, డి.పూర్ణచంద్రరావు, వి.అజయ్‌కుమార్, ఓ.శ్రీను, సి.ఐ.టి.యు నాయకులు యం.ఆంజనేయులు గార్లు ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్ళి పంపిణీ చేయుట జరిగినది అని తెలిపారు. ప్రతికుటుంబానికి రూ.500/-లు వంట సరుకులు అందజేసినట్లు తెలిపారు. మొత్తం రూ.45000/-లు కొరిశపాడు మండల ఉపాధ్యాయులనుండి విరాళాలు సేకరించడ మైనది. ఈకార్యక్రమలో సామాజిక దూరం పాటిస్తూ పంపిణీ చేస్తూ ఆయా కుటుంబాలకు అవగాహన కల్పించారు.



## జె.పంగులూరు

యు.టి.యఫ్ జె.పంగులూరు మండల శాఖ ఆధ్వర్యంలో లాక్ డౌన్ పనులు లేక ఇబ్బంది పడుతున్న 22పేద కుటుంబాలకు రూ.20000/-లు విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యం.సర్వేశ్వరరావు, మండల అధ్యక్షులు యస్.వి.దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్.వి.శ్రీనివాసరావు, యు.టి.యఫ్ నాయకులు బి.వి.రత్నం, వి.కె.సోమశేఖర్, యస్.శ్రీనివాసరావు, వి.ఏడు కొండలు, బి.రవిచంద్ర, ఎ.శ్రీధర్ మరియు రైతు సంఘ నాయకులు మల్లారెడ్డి, వినోద్, రామారావు గార్లు పాల్గొన్నారు.



## మార్టూరు డివిజన్ (మార్టూరు, బల్లికురవ, యస్.మాగులూరు, యద్దనపూడి)

కరోనా లాక్ డౌన్ వలన ఇబ్బందులు పడుతున్న 40మంది వలస కూలీలకు మార్టూరు మండల శాఖ తరపున తేది. 27,28, 29లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాట్లు చేయుచున్నాము. తక్కువ జీతాలతో ఇబ్బంది పడే మరికొంతమందికి కూడ మండల శాఖ తరపున నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నాము. విరాళాలు ఇచ్చి సహరిస్తున్న ఉపాధ్యాయ మిత్రులకు ధన్యవాదాలు.

రెండో విడతగా మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు, యద్దనపూడి ప్రాంతీయ మండల శాఖల ఆధ్వర్యంలో మార్టూరులోని ఆదిజాంబవ కాలనీలో జరిగింది. ఈ కార్యక్రమానికి మార్టూరు మండల శాఖ అధ్యక్షులు కె.రంగస్వామి అధ్యక్షత వహించారు. అతిధులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కె.రవిబాబు, సీనియర్ నాయకులు పి.వెంకటసుబ్బయ్య, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ పి.రామాంజనేయులు గార్లు పాల్గొన్నారు. ముందుగా రామిరెడ్డిగారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి కాలనీలో ఉన్న 70 పేదకుటుంబాల వారికి రూ.7000/-లు విలువచేసే కూరగాయలను పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ మండలాల బాధ్యులు షబ్బీర్, సనీల్, లక్ష్మికంత్, ప్రశాంత్, యన్.వెంకటరావు, సిహెచ్.కాలేషావలి, లక్ష్మయ్య మరియు ఉపాధ్యాయులు టి.శ్రీను, చిన్న, జి.శ్రీను, ఈశ్వరప్రసాదు, జిలాని, రత్నారావు, షేక్ మౌలాలి, యలమందయ్య, ఎ.వెంకటేశ్వర్లు, సూర్యప్రకాశరావు మరియు సి.ఐ.టి.యు నాయకులు బి.హనుమంతరావు గార్లు పాల్గొన్నారు.

కరోనాను అరికట్టడంలో భాగంగా లాక్ డౌన్ సందర్భంగా బల్లికురవ మండలంలోని వైదన నార్కట్పల్లి రోడ్డు ప్రక్క పనులు లేక ఇబ్బంది పడుతున్న 25పేద కుటుంబాల వారికి యు.టి.యఫ్ బల్లికురవ మండల శాఖ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల ప్యాకెట్లు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో యం.ఇ.ఓ వీరరాఘవయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కె.రవిబాబు, ఆడిట్ కమిటీ మెంబర్ పి.రామాంజనేయులు, కు.సం.వ డైరెక్టర్ పెద్దబ్బాయి, మండల బాధ్యులు సి.హెచ్.శ్రీనివాసరెడ్డి, ఎ.మోహన్, వెంకట్రావు, జి.వీరాంజనేయులు, ఐ.శ్రీనివాసరావు, భాస్కరరావు పాల్గొన్నారు.



## చీరాల మండల శాఖ

కరోనా వ్యాధి నిర్మూలనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లాక్‌డౌన్ విధించిన సందర్భంలో యు.టి.యఫ్ రాష్ట్ర, జిల్లా శాఖల సూచనలు మేరకు యు.టి.యఫ్ చీరాల మండల శాఖ ఆధ్వర్యంలో వారి కార్యకర్తలు అందించిన సుమారు రూ.55,000/-ల ఆర్థిక సహాయంతో సుమారు 187నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను ఈపురుపాలెం, తోటవారిపాలెం, సారవపాలెం, బుర్లవారి పాలెం, గవినివారి పాలెం మరియు రామకృష్ణాపురం, స్టాలిన్ సెంటర్‌లోని పారిశుధ్య కార్మికులు, ఆశావర్కలకు అందించడం జరిగింది. యు.టి.యఫ్ సామాజిక స్పృహకు సంబంధించిన ఈ బృహత్తర కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు, జి.సూరిబాబు, షేక్.జానీబాష, చీరాల మండల శాఖ గౌరవాధ్యక్షులు యం.వెంకటేశ్వర్లు, అధ్యక్షులు బి.బాలచంద్రరావు, ప్రధాన కార్యదర్శి యం.రవి, కోశాధికారి టి.నాగమల్లేశ్వరరావు, చీరాల మండల శాఖ సభ్యులు ఆర్.ఆంజనేయులు బి.బిక్షాలుబాబు, పి.సీతారామరాజు, ఎ.డి.బాలాజీ, యం.శ్రీనివాసులు, ఇ.హనుమంతురావు, టి.వి.కేశవస్వామి, సిహెచ్.వెంకటేశ్వరరావు, బి.చంద్రశేఖరరావు, యు.టి.యఫ్ సీనియర్ నాయకులు జి.నాగేశ్వరరావు, కె.వీరాంజనేయులు, సతీష్, శ్రీనాద్, సిహెచ్.సుబ్బారావు, జె.వి.వి.నాయకులు కె.రామారావు, సి.ఐ.టి.యు నాయకులు బాబురావు, నాగేశ్వరరావు, యన్.జి.ఒ నాయకులు హరిప్రసాదు గార్లు ఈ కార్యక్రమంలో పాల్గొనిరి.




## వేటపాలెం మండల శాఖ

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వేటపాలెం మండల శాఖ చేయూతనందించిన మండల ఉపాధ్యాయుల ఆర్థిక సహకారంతో వచ్చిన సొమ్ముతో తేది.18.04.2020 మరియు 19.04.2020న రెండు రోజులలో మన మండలంలో పూటగడవని నిరుపేదలను ఆదుకోవాలనే స్పృహతో దేశాయిపేట పంచాయితీ పరిధిలోని జీడిపప్పు బట్టీల దగ్గర సంపత్ నగర్, యస్టీ కుటుంబాలకు మరియు వేటపాలెం, దేశాయిపేట పంచాయితీలలో పనిచేయు పారిశుద్య కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు జి.సూరిబాబు, షేక్.జానీభాష, సీనియర్ నాయకులు జి.నాగేశ్వరరావు, కె.వీరాంజనేయులు, సి.హెచ్.బాలసుబ్రమణ్యం, జిల్లా కు.సం.వ డైరెక్టర్ డి.హైమారావు, మండల బాధ్యులు మరియు కార్యకర్తలు బి.వెంకటేశ్వర్లు, యస్.శాంబశివరావు, సిహెచ్.సతీష్, పి.చంద్రారెడ్డి,

బి.భాస్కరరావు, బి.ఆర్.సి.కుమార్‌బాబు, కె.వీరప్రసాద్, సిహెచ్.నాగేశ్వరరావు, డి.జయకృష్ణ, జి.వెంకటేశ్వర్లు, మరియు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె.రామారావు, సి.ఐ.టి.యు నాయకులు బాబురావు గార్లు పాల్గొన్నారు. వీరికి మరియు మండలంలో ఆర్థిక సహకారం అందించిన ఉపాధ్యాయులందరికీ మండల శాఖ పక్షాన పేరు పేరున ధన్యవాదములు.



**చిన్నగంజాం మండల శాఖ**

మానవ మనుగడకు మాన్పుగా మారిన కరోనా నుండి విముక్తి కలిగించుటకై ప్రభుత్వం ప్రకటించిన లాక్ డౌన్ వలన ఉపాధి కోల్పోయి ఆకలితో అలమటించుచున్న నిరుపేద సామాజిక స్పృహతో సహాయమందించాలనే యు.టి.యఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు యు.టి.యఫ్ చిన్నగంజాం మండల శాఖ కూడ ఉపాధ్యాయులను విరాళాలు అందిచవలసినదిగా కోరినది.

యు.టి.యఫ్ చిన్నగంజాం మండలంలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు తోటివారి ఆకలి తగ్గించేదుకు మంచిమనస్సుతో అది తమ బాధ్యతగా భావించిరి. మండలంలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు 90మంది స్పందించి ప్రతి ఒక్కరు రు.1000/-తక్కు కాకుండా 90మంది కలసి మొత్తం 91,848రూపాయలు విరాళాలు ప్రకటించిరి.

ఉపాధ్యాయ దదూర హృదయుతో అందించిన విరాళాలతో 250కుటుంబాలకు వారికి సరహాయము చేయాలని మండల శాఖ నిర్ణయించుకొని ఒక్కక్క కుటుంబానికి నిత్యావసర సరుకులను ఇవ్వవలెనని నిర్ణయించింది. మొదట విడతగా 250కుటుంబాలు వారికి తేది.10.04.2020న నిత్యావసర సరుకులను అందజేసింది. రెండవ విడతగా 50కుటుంబాల వారికి తేది.25.04.2020న పంపిణీ చేసింది. చిన్నగంజాం పరిసర ప్రాంతాలలో గ్రామ కార్యద్రర్శులు, గ్రామ వాలంటీర్ల సహకారంతో నిరుపేదలను గుర్తించటము జరిగింది. ఈ 250 కిట్లను పంచినవారలో 15మంది పారిశుద్య కార్మికులు, 25మంది రిక్షా కార్మికులు, 12మంది వలస కార్మికులు, 40మంది ప్రభుదేవా కాలనీ వారు, 30మంది మహాలక్ష్మి కాలనీ వాసులు, 32మంది జాలమ్మ కాలనీ వాసులు, మిగిలినవి అంబేద్కర్ నగర్, మార్కెట్ సెంటర్, భాగ్యనగర్, సోపిరాల, కడవకుదురు, రామ కోటేశ్వర కాలని, తదితర ప్రాంతాలలో నిరుపేదలను గుర్తించి అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సరుకుల కిట్స్ పంపిణీలో పలుఆటంకాలు గుర్తైనప్పటికీ కార్యకర్తలు వాటిని ఎదుర్కొని అధికారుల అనుమతులుతో కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రంలో తహసీల్దార్ గారైన కె.ఆర్.వి ప్రసాదరావు మరియు విద్యాశాకాధికారి కె.వెంకటేశ్వరరావు, గ్రామ సెక్రరేటరీలు టి.వెంకటేశ్వరరావు, యు.సుబ్బారావు, యు.టి.యఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యస్.పాపారావు, మండల అధ్యక్షులు కె.నరసారెడ్డి, ప్రధానకార్యదర్శి షేక్.నాయబ్ రసూల్, సహాధ్యక్షులు సిహెచ్.వెంకటేశ్వర్లు, సెక్రటరీ పి.శ్రీనివాసరావు, యు.టి.యఫ్ కార్యకర్తలు యం.శ్రీనివాసరావు, వై.రామాంజనేయులు, కె.వి.సుబ్రమణ్యం, యం.శ్రీనివాసరావు, సి.ఐ.టి.యు పర్చూరు డివిజన్ కార్యదర్శి జి.ప్రతాప్ కుమార్, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



**పర్చూరు మండల శాఖ**

పర్చూరు మండల యు.టి.యఫ్ ఆధ్వర్యంలో నిరుపేద వలస కార్మికులు పారిశుద్ధ్య కార్మికులకు సుమారు 25వేల రూపాయలు విలువ కలిగినటువంటి 80కుటుంబాల వారికి నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం (యం.ఆర్.ఒ అనుమతి పత్రంతో) స్థానిక ఆరోగ్య వైద్యశాల నందు యం.డి.ఒ గారిచే ప్రారంభం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ యం.పి.పి కోట హరి ప్రసాద్ యు.టి.యఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కె.కిషోర్ కుమార్, ఎ.చంద్రశేఖర్‌బాబు, కె.డి.వి.ప్రసాద్, యం.యస్.మీర్జాన్, వెంకటస్వామి, బ్రహ్మయ్య, ఆదంషఫీ, కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.



**ఇంకొల్లు మండల శాఖ**

నిరంతరం మన వీధులను మన ఇళ్ళ నుండి చెత్తను సేకరించి మనకోసం అహర్నిశలు కష్టపడుచున్న పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు జిల్లా శాకల పిలుపు మేరకు సామాజిక స్పృహతో సామాజిక బాధ్యతగా చేయూతనందించిన మండల ఉపాధ్యాయుల ఆర్థిక సహకారంతో వచ్చిన సొమ్ముతో తేదీ.20.04.2020 ఇంకొల్లు మండలంలోని పంచాయితీలలో పనిచేయు పారిశుధ్య కార్మికులకు

నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. లబ్దిదారులు 31 కుటుంబాలు ఈ కార్యక్రమంలో ఇంకొల్లు మండల తహశీల్దార్ బ్రహ్మయ్య గారు జిల్లా కార్యదర్శి బి.హనుమంతరావు, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ యు.చెంచయ్య, జిల్లా అకడమిక్ కన్వీనర్ సిహెచ్.హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు వి.విజయలక్ష్మి, సీనియర్ నాయకులు వి.ఉదయకుమారి కె.వీరాంజనేయులు, జె.ప్రభాకరావు, గౌరవాధ్యక్షులు పి.సత్యనారాయణ మండల అధ్యక్షులు కె.యస్.అజయ్‌బాబు, ప్రధానకార్యదర్శి టి.శ్రీనివాసరావు, మండల బాధ్యులు మరియు కార్యకర్తలు సిహెచ్.శివరామకృష్ణ ప్రసాద్, టి.సాంబశివరావు, యం.మాధవ, ఎ.శ్రీమన్నారాయణ, కె.వీరారెడ్డి, షేక్.మస్తాన్ వలి వీరికి మరియు మండలంలో ఆర్థిక సహకారం అందించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులందరికీ ఇంకొల్లు మండల శాఖ పక్షాన పేరు పేరున ధన్యవాదములు.



### కారంచేడు మండల శాఖ

75కుటుంబాలకు మరియు ఆరోగ్య కార్యకర్తలకు గ్లౌజ్‌లు, సానిటర్స్‌లు సాయం చేయడం జరిగింది. ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకులు మరియు కూరగాయలు అలానే ఆరోగ్య కార్యకర్తలకు మాస్కులు, శానిటైజర్స్ పైన తెలియజేసిన నిత్యవసర వస్తువులను కారంచేడులోని నీటి కుంట దగ్గర పారిశుద్య కార్మికుల కాలనీలోని కార్మికులు, పేద ప్రజలకు కాలవ ప్రక్కన నివాసం లేని వారికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం తేది.14.04.2020న ఉదయం 10గం॥లకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్.ఐ నరసింహారావు, యం.పి.డి.ఒ ప్రద్యుమ్నకుమార్, పి.బ్రహ్మయ్య యు.టి.యఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.శ్రీనివాసరెడ్డి, జిల్లా కుటుంబ సంక్షేమ పథక డైరెక్టర్ పి.శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి జి.రమేష్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత యస్.శ్రీనివాసరావు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహిత శాఖ ఉపాధ్యక్షులు సిహెచ్.రాజేష్ గార్లు పాల్గొన్నారు.



### కందూకూరు డివిజన్ (కందుకూరు, పొన్నలూరు, వి.వి.పాలెం, గుడ్లూరు, యల్.సముద్రం)

యు.టి.యఫ్ రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు యు.టి.యఫ్ కందుకూరు డివిజన్ కందుకూరు, పొన్నలూరు, వి.వి.పాలెం, గుడ్లూరు, లింగసముద్రం మండలాల ఆధ్వర్యంలో కరోనా సేవా కార్యక్రమాలు జరిగినవి, మొత్తం 138మంది నుండి రు.88,665/-లు విరాళంగా వచ్చినవి.

తేది.07.4.2020న కందుకూరులో పట్టణంలో 160మంది పారిశుధ్య కార్మిక కుటుంబాలకు నిత్యావసర సరుకులు,కూరగాయలు పంపిణీ కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమానికి శాసన సభ్యులు శ్రీ మానుగుంట మహీధర్‌రెడ్డి గారు, పట్టణ మున్సిపల్ కమీషనర్ శ్రీ యస్.మనోహర్ గారు, యు.టి.యఫ్ జిల్లా కార్యదర్శులు కె.వెంకటేశ్వర్లు, జి.సతీష్, సీనియర్ నాయకులు యం.కోటేశ్వరరావు, టి.వి.వి కృష్ణకుమార్, ఎ.పి.యం.యస్.టి.యఫ్ ప్రధానకార్యదర్శి యన్.బోసుబాబు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.సరోజిని, డివిజన్ మహిళా కమిటీ కన్వీనర్ ప్రసన్నకుమారి మరియు మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరైనారు.

2. తేది. 10.04.2020న కందుకూరు పట్టణంలో కరోన విధులు నిర్వహిస్తున్న రక్షణ సిబ్బందికి సుమారు 60మందికి భోజన సదుపాయాలు కల్పించుట జరిగింది.

3. తేది. 15.04.2020న వి.వి.పాలెం మండల కేంద్రంలో 70కుటుంబాల నిరుపేదలకు పౌష్టికాహారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు జి.సతీష్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.మాధవరావు, సిహెచ్.శ్రీనివాసులు, సీనియర్ నాయకులు యన్.వెంకటేశ్వర్లు, యన్.బోసుబాబు మొ॥వారు పాల్గొనిరి.

4. కోవిడ్ 19 నేపధ్యంలో లాక్ డౌన్ కారణంగా యు.టి.యఫ్ కందుకూరు డివిజన్ ఆధ్వర్యంలో వలేటివారిపాలెం యస్.టి.కాలనీ నందు 70కుటుంబాలకు మాస్క్‌లు, వేరుశనగ ముద్దల ప్యాకెట్, బిస్కెట్ ప్యాకెట్‌లు పంపిణీ చేయడం జరిగింది. వి.వి.పాలెం పోలీసు స్టేషన్‌లో కోవిడ్ - 19 వైరస్ కారణంగా లాక్ డౌన్ నేపధ్యంలో పోలీసు శాఖ సిబ్బందికి సానిటైజర్లు, మాస్కులు అందజేయడం జరిగింది.

5. తేది.02.05.2020న పొన్నలూరు మండల శాఖ ఆధ్వర్యంలో 20కుటుంబాలకి నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు.

ఇదేరోజున యు.టి.యఫ్ కందుకూరు డివిజన్, జనవిజ్ఞాన వేదిక గుడ్లూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో 120 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ జరిగింది.



### కొండపి మండల శాఖ

కరోనా వైరస్ కారణంగా లాక్‌డౌన్ వలన పనులు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు యు.టి.యఫ్ కొండపి మండల శాఖ ఆధ్వర్యంలో తేది.28.04.2020న నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు ఆ సంఘ బాధ్యులు జి.సురేష్ బాబు తెలిపారు. పెరిదేది, కొండపి, దాసిరెడ్డి పాలెం, కె.జి.కండ్రిక, బి.సి.కాలనీ, తాటకుల పాలెం లోని 80కుటుంబాలకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తొలుత సంఘ గౌరవాధ్యక్షులు పి.కృష్ణమూర్తి, అధ్యక్షులు యం.మాలకొండయ్య గార్లు జెండా ఊపిప్రారంభించారు. ఇంటింటికీ వెళ్ళి పంపిణీ చేయుట జరిగినది అని తెలిపారు. ప్రతికుటుంబానికి 15రోజులకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక దూరం పాటిస్తూ పంపిణీ చేస్తూ ఆయా కుటుంబాలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఉపాధ్యాయులు సురేష్, మల్లికార్జున, చంద్రశేఖర్, శ్రీను, కృష్ణమూర్తి, వీరయ్య, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



### జరుగుమల్లి మండల శాఖ

తేది.11.04.2020 శనివారం నాడు ఉదయం 10గంIIలకి జరుగుమల్లి మండల యు.టి.యఫ్ ఆధ్వర్యంలో లాక్ డౌన్ కారణంగా కె.బిట్రగుంట యస్.టి కాలనీ యందు నిరుపేద 210 కుటుంబాలకు 8500/- విలువ కలిగిన ఉల్లిపాయలును పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యు.టి.యఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శి బి.నరసింగరావు, వి.బ్రహ్మయ్య, కె.రమేష్, పి.వెంకట్రావు, కె.వెంకట్రావు,ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.



### సింగరాయకొండ మండల శాఖ

"అధ్యయనం, అధ్యాపనం, సామాజిల స్పృహ" అనే ఆశయాల సాధనలో భాగంగా ఈ రోజు అనగా తేది.18.04.2020న ఉదయం 9గంటల 30నిIIలకు ఎ.పి.యస్.ఆర్.టి.సి బస్టాండ్ వద్ద మండల పరిధిలోని 106మంది పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు ఒక్కొటి రూ.328/- విలువ చేసే నిత్యావసర వస్తువులను అనగా మొత్తం రూ.34,768/- లు విలువ చేసె నిత్యావసర సరుకులు మరియు రూ.1060/- విలువ చేసె మాస్కులను స్థానిక సి.ఐ యు.శ్రీనివాసులు, యస్.ఐ.యం.శ్రీనివాసరావు మరియు ఇంచార్జి యం.పి.డి.ఒ శ్రీ.జి.కృష్ణారావు గారి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరిగింది. రూ.10000/-లు విలువ చేసే అరటి పండ్లు పోలీస్ సిబ్బందికి, అతిధులకు పంపిణీచేశాం, ఈ సందర్భంగా అతిధలు మాట్లాడుతూ ప్రస్తుతం కరోనా మహమ్మారి సందర్భంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగ పరిశుభ్రత చాలా ముఖ్యమని, ప్రతి ఒక్కరూ మాస్కులు పెట్టుకోవాలని, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ "సామాజిక స్పృహ " అనే లక్ష్యంతో నిరుపేదలకు స్వచ్ఛ భారత్‌లో ముఖ్యమైన పారిశుద్య కార్మికులకు సహాయ పడటం చాలా గొప్ప విషయం అని చెప్పారు.

యు.సుధాకర్‌రెడ్డిగారు ఈ కార్యక్రమంలో యు.టి.యఫ్ జిల్లా సహాధ్యక్షులు జె.కేశవరాజు, సహాధ్యక్షురాలు పి.రాజసులోచన మండల అధ్యక్షులు బి.సుధాకరరెడ్డి, యు.టి.యఫ్ జిల్లా కౌన్సిలర్ కొల్లూరి వెంకయ్య, శ్రీమతి సిహెచ్.వి.కృష్ణ కుమారి కోశాధికారి కె.వి.రమణారావు, సి.ఐ.టి.యు కొండపి నియోజక వర్గ నాయకులు రాము, యు.టి.యఫ్ సీనియర్ నాయకులు రామ్మూర్తి, ఎడ్ల రంగయ్య, సురేంద్ర, బి.శ్రీనివాసులురెడ్డి, ఆర్.సుందరరాజు, ఎ.వెంకటస్వామి, కళ్యాణి, ప్రజాశక్తి విలేకరి రవి గార్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.




### ఉలవపాడు మండల శాఖ

లాక్‌డౌక్‌డౌన్ వల్ల ఇబ్బంది పడుతున్న ఒంటరిగా నివసిస్తున్న ముసలివారికి, వికలాంగులకు, రేషన్ కార్డులు లేకుండా నిస్సహాయంగా ఉన్నవారికి, మామిడి తోటల్లో మారుమూలల ఉన్న పూటగడవని మనం చేసే సహాయానికి అర్హత ఉన్న యస్టీ కుటుంబాలకు, ఉలవపాడు మండల రిపోర్టర్స్ 12మందికి సహాయం చేయడానికి మండల శాఖ నిర్ణయించి రు.50168/- విరాళాల రూపంలో సేకరించి, మొత్తం నాలుగు గ్రామాలలో గుర్తించిన 132మందికి ఒక్కొక్కరికి రు.380/- విలువ చేసే 50168/- విలువగల నిత్యావసర సరుకులను వారి ఇళ్ళకు వెళ్ళి అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గౌరవనీయులు శ్రీయుత కందుకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మాన్య శ్రీ మానుగుంట మహీధర్‌రెడ్డిగారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. వారు ఈ కార్యక్రమం గురించి ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఉపాధ్యాయులకు ఈ నెలలో అర్థ జీతాలు వచ్చినప్పటికీ, కుటుంబంలో ఖర్చులు, లోనులు ఉన్నప్పటికీ సామాజిక బాధ్యతగా పేదవారి కడుపు నింపడానికి ముందుకు వచ్చిన యు.టి.యఫ్ ఉలవపాడు మండల శాఖకు అభినందనలు అని తెలిపారు. ఈ కార్యక్రమం ఎంతో క్రమశిక్షణగా, జీవితంలో మరువలేని విధంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ఉలవపాడు యం.పి.డి.ఒ రవికుమార్, ఉలవపాడు యం.ఇ.ఒ చెంచెపున్నయ్య, ఇ.ఒ.ఆర్.డి చెంచమ్మ, మండల అధ్యక్షులు జిల్లా సహాధ్యక్షులు జె.కేశవరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.నాగేంద్రరావు, యస్.జాలయ్య గార్లు మరియు ఇతర కార్యకర్తలు మొత్తం 30మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయడానికి సహకరించిన జిల్లాశాఖ వారికి, జిల్లా కార్యదర్శి వర్గం జె.కేశవరాజు గారికి, కె.వెంకటేశ్వర్లు గారికి, కౌన్సిలర్ బి.లక్ష్మి నారాయణగారికి ఉలవపాడు మండల శాఖ నుండి ఉధ్యమాభివందనాలు.




## కనిగిరి

తేది.03.04.2020న యు.టి.యఫ్ కనిగిరి మండలశాఖ ఆధ్వర్యంలో రూ.74000/-లు విలువచేసే నిత్యావసర సరుకులు 130కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఒ మల్లికార్జున, యం.ఇ.ఓ జె.ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యం.వెంకటేశ్వరరెడ్డి, వి.మాలకొండారెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్.ఖాజారహ్మతుల్లా, రాష్ట్ర కౌన్సిలర్లు యన్.రామచంద్రారెడ్డి, యస్.ఉమామహేశ్వరి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యం.రాము, కనిగిరి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రసూల్, హరిప్రసాద్, వెలిగండ్ల మండల బాధ్యులు యం.కె.షరీఫ్, వెంకటేశ్వర్రెడ్డి, జె.వి.వి నాయకులు షేక్.ఖాజాహుస్సేన్ సి.ఐ.టి.యు నాయకులు కేశవరావు, సుబ్బారెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## హనుమంతునిపాడు మండల శాఖ

లాక్‌డౌన్ వల్ల ఇబ్బంది పడుతున్న ఇంటరిగా నివసిస్తున్న ముసలివారికి, వికలాంగులకు సహాయం చేయడానికి మండల శాఖ నిర్ణయించి రూ.46,000/- విరాళాల రూపంలో సేకరించి, మొత్తం పదకొండు గ్రామాలలో గుర్తించిన 106 మందికి ఒక్కొక్కరికి రు.445/- విలువ చేసే నిత్యావసర వస్తువులను వారి ఇళ్ళకు వెళ్ళి అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు యస్.బ్రహ్మానందరెడ్డి, ప్రధానకార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఖాజారహ్మతుల్లా, రాష్ట్ర కౌన్సిలర్ ఉమామహేశ్వరి, శేషారెడ్డి, రవీంద్రరెడ్డి, గోవిందరెడ్డి, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.



## పామూరు మండల శాఖ

తేది.25.04.2020నుండి 30.04.20 వరకు యు.టి.యఫ్ పామూరు మండల శాఖ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దాదాపు 300మందికి భోజనాలు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ తిరుపతయ్య, పామూరు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.నారాయణరెడ్డి, కె.నాగేశ్వరరావు గార్లు పాల్గొన్నారు.

## వెలిగండ్ల మండల శాఖ

కరోనా లాక్ డైన్ వలన ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు తేది.26.04.20న వెలిగండ్ల మండల శాఖ ఆధ్వర్యంలో 64కుటుంబాలకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యం.వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్.ఖాజా రహమ్‌తుల్లా, రాష్ట్ర కౌన్సిలర్ యన్.రామచంద్రారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యం.రాము, వెలిగండ్ల మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.కె.షరీఫ్, వి.వెంకటేశ్వరరెడ్డి, కనిగిరి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, పి.యం.రసూల్, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విరాళాలు ఇచ్చి సహకరించిన ఉపాధ్యాయ మిత్రులకు దన్యవాదాలు తెలియజేశారు.



## సి.యస్ పురం మండల శాఖ

యు.టి.యఫ్ సి.యస్ పురం మండలశాఖ ఆధ్వర్యంలో సి.యస్ పురంలోని పాముల వారి కాలనీ, యస్టీ కాలనీ, వడ్డె పాలెం లోని 80 నిరుపేద కుటుంబాలకు, పారిశుధ్య కార్మికులకు 40వేల రూపాయల విలువగల సరుకులు, కూరగాయలు, మాస్కులు పంపిణీచేసాము. ఈ కార్యక్రమంలో యం.ఇ.ఒ జె.ప్రసాదరావు, యం.పి.డి.ఒ బాలాజీ, సబ్ ఇన్స్పెక్టర్ యన్.సుబ్బారావు, యు.టి.యఫ్ మండల అధ్యక్షులు యం.సురేష్, ప్రధాన కార్యదర్శి ఐ.కొండయ్య, నాయకులు వీరాంజనేయులు, లక్ష్మీనారాయణ, పాదుషా, జె.వెంకట్రావు, యన్.వెంట్రామయ్య, రఘురామయ్య, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విరాళాలు అందజేసిన ఉ పాధ్యాయులందరికి యు.టి.యఫ్ మండల శాఖ తరపున ధన్యవాదాలు.



## పి.సి.పల్లి మండల శాఖ

పి.సి.పల్లి మండలంలో 15గ్రామాలకు చెందిన 100 నిరుపేద దళిత, గిరిజన కుటుంబాలకు 40వేల రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు మరియు కూరగాయలు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పి.సి.పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. జెడ్పీ హైస్కూల్ పి.సి పల్లి నందు యు.టి.యఫ్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి ఖాజా రహంతుల్లా, అధ్యక్షులు యస్.ఏసుబాబు, ప్రధానకార్యదర్శి యం.రామారావు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఎ.పోతులూరయ్య, కొండలరావు, జి.చెన్నయ్య, యస్.రమణయ్య గార్లు తదితరులు పాల్గొన్నారు.



## పొదిలి డివిజన్ (పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండల శాఖలు)

పొదిలి ప్రాంతీయ మండలాలు (పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి) ఆధ్వర్యంలో ఈరోజు పొదిలి పంచాయితీ పారిశుద్య కార్మికులకు వంద కుటుంబాలకు రూ.50,000/-లు విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మార్వో ప్రభాకర్‌రావు గారు మరియు యు.టి.యఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రమణారెడ్డి, యు.టి.యఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రాజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి షేక్.అబ్దుల్ హై, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ బి.బుజ్జిబాబు, మూడు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.బాల కాశిరెడ్డి, సిహెచ్.వెంకటేశ్వర్లు, ఆర్.చంద్రమౌళి, జి.శ్రీనివాసులు, సిహెచ్.లింగయ్య, పి.శ్రీనివాసరెడ్డి, వి.మల్లికార్జునరావు, పి.వెంకటేశ్వర్లు, నాగార్జున, కె.శ్రీనివాసరావు, సత్యనారాయణ, సుదర్శన్ రెడ్డి, టి.శ్రీనివాసరావు, భాస్కర్ కోటేశ్వరరావు గార్లు పాల్గొన్నారు.

రెండోవిడతగా పొదిలి ప్రాంతీయ మండలలాల ఆధ్వర్యంలో 160మంది జాప్లాపురం గిరిజనులకు మధ్యాహ్న బోజనము పంపిణీ చేయడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో యు.టి.యఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.రమణారెడ్డి, ఆడిట్ కమిటీ సభ్యులు వి.యస్.కె రాజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి అబ్దుల్ హై, కె.కె.మిట్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.చంద్రమౌళి, జి.శ్రీనివాసులు, పొదిలి మండలం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బాల కాశిరెడ్డి, సిహెచ్.వెంకటేశ్వర్లు, సీనియర్ కామ్రేడ్ నాసార్ మహమ్మద్ గారు, ఆశీర్వాదం యస్.సత్యనారాయణరెడ్డి గార్లు తదితరులు పాల్గొన్నారు.

లాక్‌డౌన్ కారంణంగా పనులు లేక ఇబ్బంది పడుతున్న నిరుపేదలను యు.టి.యఫ్ మర్రిపూడి శాఖ ఆధ్వర్యంలో మరియు ఉపాధ్యాయుల సహకారంతో నేడు మర్రిపూడిలో 20కుటుంబాలు, కామేపల్లిలో 10కుటుంబాలు, పొన్నొరులో 10 కుటుంబాలకు స్థానిక సి.ఐ ఎ.సుబ్బరాజు గారి చేతులమీదుగా నిత్యావసర వస్తువులు పంపణీ చేయడం జరిగింది. మరియు పోలీస్ డిపార్ట్‌మెంట్ వారు చేస్తున్న సేవలకు గాను మర్రిపూడి పోలీస్ స్టేషన్‌కు 120మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యు.టి.యఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్.అబ్దుల్ హై, యు.టి.యఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వల్లంరెడ్డి వెంకటేశ్వర్లు, సి.హెచ్.లింగయ్య, రిటైర్ యల్.యఫ్.యల్. హెచ్.యం సిహెచ్.సుబ్బారావు, షేక్.నాసర్, యస్.లీలావతి, కె.లక్ష్మిరాజ్యం, ఎ.సత్యవతి, జి.వి.గోపయ్య, కామేపల్లి యం.పి.పి. స్కూల్ హెచ్.యం.టి.రతన్ బాబు, యస్.అనామిక, యం.ప్రసాద రావు, యన్.శ్రీనివాసులరెడ్డి, యం.పి.పి.యస్ హెచ్.యం. ఆర్.కోటేశ్వరరావు, వి.చెన్నకేశవబాబు, సి.హెచ్.అజయ్‌కుమార్ మరియు ఇతర ఉపాధ్యాయులు దాతలు పాల్గొన్నారు.



**దర్శి మండల శాఖ**

తేది.17.04.2020న దర్శి యు.టి.యఫ్ ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం సందువారిపాలెం సాయిబాబా గుడి దగ్గర 17కుటుంబాలకు, ఆటోనగర్‌లోని కాగితాలు ఏరుకునే 13కుటుంబాలకు, పుచ్చలమెట్టలోని 16 కుటుంబాలకు రు.200/ విలువ చేసే నిత్యావసరాలు మరియు 150 మాస్కులు ఇవ్వటం జరిగింది. ఈకార్యక్రమంలో 46కుటుంబాలకు పంపిణీ చేశాము.

తేది.19.04.2020న దర్శి మండల శాఖ నిత్యావసర సరుకులు పంపిణీ ఉదయం 7గం॥లకు పంపిణీ చేశారు. కురిచేడురోడ్‌లోని 6 నిరుపేదలకు కుటుంబాలకు, గడియార స్థంబం సెంటర్లో చెప్పులు కుట్టేవారు 4మంది నిరుపేదలకు,యస్సీ పల్లెలలో 4మందినిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులుపంపిణీ చేయడం జరిగింది.

తేది.22.04.2020న అద్దంకి రోడ్‌లోని యస్టీ కాలనీ లోని 100 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు కామిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కె.జైహింద్ రెడ్డి, బి.బాస్కరరెడ్డి, యం.నాగేశ్వరరావు, పెంచలయ్య, వి.రామిరెడ్డిగార్లు పాల్గొన్నారు.



**తాళ్ళూరు మండల శాఖ**

యు.టి.యఫ్ రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖ పిలుపు మేరకు కరోనా ప్రభావంతో లాక్ డౌన్ కారణంగా ఇబ్బంది పడుతున్న తాళ్ళూరు మండలంలోని 70మంది పారిశుధ్య కార్మికులకు, 15మంది పేద కుటుంబాలకు యు.టి.యఫ్ తాళ్ళూరు మండల శాఖ ఆధ్వర్యంలో సామాజిక దూరం పాటిస్తూ 25వేల రూపాయలు విలువ చేసె నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యు.టి.యఫ్ తాళ్ళూరు మండల శాఖ అధ్యక్షులు జి.యల్.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి యస్.కోటయ్య, సహాధ్యక్షులు ఐ.హనుమారెడ్డి, సీనియర్ నాయకులు టి.శ్రీనివాస్, వై.శ్రీనివాసరెడ్డి, స్వామిదాసు, ప్రధానకార్యదర్శి యస్.కోటయ్య, యు.టి.యఫ్ నాయకులు జి.కోటేశ్వరరెడ్డి, యం.రమణారెడ్డి, జి.కొండయ్య, యం.కృష్ణ, పి.శ్రీనివాస్, ఎ.మల్లికార్జున, యం.ఆర్.ఓ బ్రహ్మయ్య, యం.పి.పి.ఓ, యస్.ఐ.నాగరాజు, యం.ఇ.ఓ జి.సుబ్బయ్య, మరియు సి.ఐ.టి.యు నాయకులు పి.హనుమంతరావు గార్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న 40మందికి మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమం విజయవంతమగుటకు కృషిచేసిన జిల్లా కార్యదర్శి వై.యలమందారెడ్డిగారికి, తాళ్ళూరు యు.టి.యఫ్ కార్యకర్తలకు ధన్యవాదములు.



**ముండ్లమూరు మండల శాఖ**

యు.టి.యఫ్ ప్రధాన సూత్రాలైన "అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ" లో భాగంగా యు.టి.యఫ్ రాష్ట్ర జిల్లా నాయకత్వం పిలుపు మేరకు, ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండల యు.టి.యఫ్ యూనిట్ తలపెట్టిన కార్యక్రమం.

మండలంలోని జమ్ములమడక యస్.టి కాలనీలో ఉన్న 30 కుటుంబాలకు యు.టి.యఫ్ ఆధ్వర్యంలో యం.ఆర్.ఓ పార్వతిగారు, యం.ఇ.ఓ ఐ.శ్రీనివాసరావుగారిచే 12రకముల నిత్యావసర వస్తులు, కూరగాయలు 2వసారి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు క్రిష్ణారావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు గోగుల కోటేశ్వరరావు, అరవల్లి ప్రధానోపాధ్యాయులు యన్.ఆదాం, కెల్లపల్లి ప్రధానోపాధ్యాయులు కె.సురేష్, కోశాధికారి డి.శ్రీనివాసరావు, సి.పి.యం నాయకులు హనుమంతరావు, ఆంజనేయులు గార్లు పాల్గొన్నారు.

కరోనా వైరస్ నివారణ విధులలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు, పోలీసు, సచివాలయ సిబ్బందికి కురిచేడు యు.టి.యఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మాస్కులు, శానిటర్లు పంపిణీ జరిగింది. కార్యక్రమలో యు.టి.యఫ్ అధ్యక్షులు ఎ.శ్రీనివాసరెడ్డి, ప్రధానకార్యదర్శి యు.మాధవరావు, కోశాధికారి యం.శ్రీనివాసరావు, గౌరవఅధ్యక్షులు జె.రామయ్య, సీనియర్ నాయకులు అల్లాబకాష్ మీరా, షేక్.ఖాదర్‌వలి, యం.గౌష్ బాష, డి.జాన్‌బాబు, కె.పూర్ణచంద్రరావు, యన్.శ్రీనివాసరావు, కె.శ్యాంబాబు, వై.వెంకటేశ్వర్లు, కె.రామకృష్ణ, వి.రూబెన్, కె.విజయ భాస్కర్, బి.చక్రపాణి, డి.లక్ష్మయ్య, పి.ఆదిలక్ష్మి, శ్రీలక్ష్మి, కె.హిల్డా నైటింగేల్, పాల్గొన్నారు. ముఖ్య అతిధులుగా కురిచేడు సి.ఐ రామిరెడ్డిగారు, యం.ఇ.ఓ వస్రాం నాయక్ గార్లు హాజరైనారు. దాత :- బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్, మాజీ యం.యల్.ఎ శివప్రసాద్‌రెడ్డి, దరిశి జె.డ్పీ.టి.సి వెంకాయమ్మ గార్లు. తదితరులు పాల్గొన్నారు.



**దొనకొండ మండల శాఖ**

యు.టి.యఫ్ దొనకొండ కరోనా విపత్తు సందర్భంగా యు.టి.యఫ్ దొనకొండ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ మిత్రులనుండి సేకరించిన రూ.77,448/-లు విరాళాలతో దొనకొండ మండలంలో ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి నిత్యావసర సరుకులను అందజేయడం జరిగింది. 1.మొదటి విడత తేది.06.04.2020న 25నిరుపేద పారిశుద్య కార్మిక కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.500 చొప్పున నిత్యావసర సరుకులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక యం.యల్.ఎ శ్రీ మదిశెట్టి వేణుగోపాల్‌గారు ప్రారంబించడం జరిగింది.

2.రెండోవిడత తేది.07.04.2020 అరవల్లి పాడు గ్రామంలోని 25నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి నిత్యావసర సరుకులను పంపిణీచేయడం జరిగింది.

3.మూడో విడతగా తేది.08.04.2020స్థానిక యు.టి.యఫ్ ఆఫీస్, బస్టాండ్ కూడలి ప్రాంతం, బేతేలుపురం, ఒబ్బాపురం తదితర ప్రాంతాలలోని 50 నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి నిత్యావసర సరుకులు మరియు కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది.

4. నాలుగో విడతగా తేది.13.04.2020 దొనకొండ యస్సీ హాస్టల్‌లో ఎస్సీ కాలనీ, సాయిబాబ గుడి ఏరియా మరియు బ్రహ్మారావుపేట లోని 73 నిరుపేద కుటుంబాలను గుర్తించి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.



**కురిచేడు మండల శాఖ**

తేది.07.04.2020 మరియు 09,04,2020 లలో రెండు విడతలగా కురిచేడు మండల శాఖ ఆధ్వర్యంలో రూ.48500/-తో 150 కుటుంబాలకి నిత్యావసర సరుకులు, కోవిడ్ -19 విధులు నిర్వహిస్తున్న పోలీసులు, ఉపాధ్యాయులు, గ్రామసచివాలయం సిబ్బందికి మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యం.యలమందారెడ్డి, కురిచేడు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.శ్రీనివాసరెడ్డి, యు.మాధవరావు, గౌరవాధ్యక్షులు జె.రామయ్య, సహాధ్యక్షులు బి.జాన్‌బాబు, కె.హెడానైటింగేల్, జిల్లా కౌన్సిలర్లు యస్.కె.ఎ మీరా, షేక్.ఖాదర్ వలి, యం.గౌస్‌బాషా, యు.అంకయ్య, కోశాధికారి యం.శ్రీనివాస రావు, దర్శి మండల అధ్యక్షులు డి.వెంకటరెడ్డి మరియు ఉపాధ్యా యులు డి.లక్ష్మయ్య, వి.రూబెన్, బి.చక్రపాని, కె.రామకృష్ణ, యస్.శ్రీనివాసరావు, పి.పూర్ణచంద్రరావు, పి.అన్వర్ బాషా, వై.వెంకటేశ్వర్లు, కె.శ్యాంబాబు, కె.జ్యోతి గార్లు పాల్గొన్నారు.



**తర్లుపాడు మండల శాఖ**

తర్లుపాడు యు.టి.యఫ్ మండల శాఖ చెన్నారెడ్డి పల్లి, సీతానాగులవరం, మరియు సూరేపల్లి లోని 145పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల తహసీల్దార్ గ, యం.ఇ.ఒ సుజాత, యస్.ఐ. ఎ.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీరాములు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, మండల కార్యవర్గం సభ్యులు పి.వెంకటరెడ్డి, యం.చలమయ్య, టి.వి.రంగారెడ్డి, కె.వి.రమణారెడ్డి, నాసరయ్య, కృష్ణారెడ్డి, మస్తాన్ సాహెబ్, బాలరాజు గార్లు మొదలగు వారు పాల్గొన్నారు.



**మార్కాపురం మండల శాఖ**

ఐక్య ఉపాధ్యా ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు, కరోనా ప్రకృతి వైపరీత్యం వల్ల లాక్ డౌన్ చేయడం వలన ఇబ్బంది పడుతున్న ప్రజలను ఆదుకోవడానికి ప్రతి మండలం నుంచి ఎవరి వంతు సహకారం వారు అందిస్తున్నారు. ఆమేరకు మార్కాపురం మండలం నుండి బాపూజీ కాలనీలో 125 కుటుంబాలకు రాయవరం తర్వాత ఉన్నటువంటి ఎస్సీ కాలనీలో 15 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు పంచడం జరిగినది. ఈ కార్యక్రమానికి మార్కాపురం మండల శాఖ నుంచి స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.40600/-విలువగల నిత్యావసర సరుకులను పంపిణీ

చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖాధికారి బి.రామదాస్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి బి.శ్రీరాములు, మండల అధ్యక్షులు కె.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సి హెచ్.చలమయ్య, గౌరవాధ్యక్షులు నాగరాజు, సి.ఐ.టి.యు కార్యదర్శి రఫి, 14వ వార్డు మాజీ కౌన్సిలర్ రాజు గార్లు ఇంకా సీనియర్ కార్యకర్తలు, సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడంమైనది. ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి సహకరించిన అటువంటి సంఘ సభ్యులకు, విరాళం ప్రకటించిన దాతలకు ఐక్య ఉపాధ్యా ఫెడరేషన్ మార్కాపురం మండలం తరపున ప్రత్యేక దన్యవాదాలు తెలియజేస్తున్నాము.



## పెద్దారవీడు మండల శాఖ

యు.టి.యఫ్ పెద్దారవీడు మండల శాఖ ఆధ్వర్యంలో తేది.05.04.2020న గౌరవ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు డా॥ఆదిమూలపు సురేష్ గారి చేతులమీదుగా పెద్దారవీడు మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఈ కార్యక్రమం ప్రారంభించడమైనది. తొలత బాబు జగ్‌జీవన్‌రావ్ జయంతిని పురస్కరించుకొనని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. విద్యాశాఖ మంత్రి మాట్లాడుతూ యు.టి.యఫ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదగ విషయమని రాష్ట్ర ప్రభుత్వం దరబున హృదయపూర్వక ధన్యవాధములు తెలియజేశారు. అనంతరం పెద్దారవీడు చెంచుకాలనీకి చెందిన 50గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శానిటేషన్ వర్కర్స్ మరియు సచీవాల సిబ్బందికీ మాస్కులు, శానీటైజర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి, యం.ఇ.ఓ డి.మస్తాన్ నాయక్, మాజీ డిప్యూటీ డిఇఓ సిహెచ్.వెంకటరెడ్డి, వై.సత్యనారాయణరెడ్డి, ఆడిట్ కమిటీ మెంబర్ వి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెద్దారవీడు మండల శాఖ ఆధ్వర్యంలో లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన కుంట గ్రామం లోని 25 ఎస్టీ కుటుంబాలకు రెండవ విడత నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిగారైన బి.మస్తాన్ నాయక్ గారు సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణగారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వెంకట్రామి రెడ్డి గారు ఒక్కొక్క కుటుంబానికి రెండు వందల చొప్పున ఐదువేల రూపాయల చొప్పున ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రంమలో జిల్లా కార్యదర్శి బి.శ్రీరాములు, మండల శాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పాపయ్య, యలమందారెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్, బి.చెన్నారెడ్డి, వెంకట్రావు, పి.శ్రీనివాసులు, సి.ఆర్.పి వీరాంజనేయులు గార్లు హాజరయ్యారు. తిరుమలాపురం ఎయిడెడ్ పాఠశాల ప్రధనోపాధ్యాయులు కేశవరావు గారు ఉచితంగా తన సొంత కారులో సరుకులను తీసుకువచ్చి పంపిణీ చేశారు.

ప్రగళ్ళ పాడు చెంచుగూడెం గిరిజనులకు నిత్యావసర వస్తువుల పంపిణీ సందర్బంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ.వె వెంకట రామిరెడ్డి గారు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిత్యావసర సరుకులతో పాటు అదనంగా రూ.200/-లు ప్రతి కుటుంబానికి అందజేశారు. కరోన గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను గిరిజనలకు తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి బి.శ్రీరాములు, యు.టి.యఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు. ఈనాటి కార్యక్రమానికి సహకరించిన దాతలకు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులకు అధికారులకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.




## త్రిపురాంతకం మండల శాఖ

యు.టి.యఫ్ త్రిపురాంతకం ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు, నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సంఘ రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపు మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో కరోనా వైరస్ లాక్ డౌన్ నేపధ్యంలో త్రిపురాంతకంలోని 95నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను యం.ఇ.ఓ కె.తులసి మల్లికార్జున నాయక్, ఎ.యం.ఒ జి.జయపాల్ గార్ల చేతులమీదుగా పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఇటువంటి బృహత్తర కార్యక్రమం చేపట్టిన యు.టి.యఫ్ త్రిపురాంతక మండల శాఖను మరియు విరాళాలు అందించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.వి.నరసిహారావు, మండల శాఖ అధ్యక్షులు బి.సురేష్ బాబు, ప్రధానకార్యదర్శి ఎ.సుందరరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ యం.శ్యామ్‌రాజ్, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా డైరెక్టర్ కె.నాగభూషణం, ఉపాధ్యక్షులు ఆర్.వి.రామాంజనేయులు, కోశాధికారి బి.శ్రీనివాసులు, కుటుంబ సంక్షేమ పథకం మండల కన్వీనర్ పి.వి.శ్రీబాబు, జిల్లా కౌన్సిలర్లు ఎ.వెంకటేశ్వర్లు

యం.పద్మనాభరెడ్డి, యన్.భాస్కర్, కె.మల్లారెడ్డి గార్లు మరియు మండల కౌన్సిలర్స్ జి.కోటేశ్వరరావు, డి.మదార్, టి.సురేష్, షేక్.అజీమ్, పి.వి.రమణ, యం.సత్యనారాయణ, ఎ.సి.హెచ్. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విరాళాలు అందించిన ఉపాధ్యాయులందరికి యు.టి.యఫ్ త్రిపురాంతకం మండల శాఖ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## గిద్దలూరు మండల శాఖ

గిద్దలూరు డివిజన్, జన విజ్ఞాన వేదిక, యస్.బి.ఐ ఉద్యోగి అవినాష్ గార్ల ఆధ్వర్యంలో సి.ఐ.టి.యు నాయకులు ఆవులయ్య గారి సహకారంతో గిద్దలూరు పట్టణంలోని 50నిరుపేద కుటుంబాలకు స్థానిక యు.టి.యఫ్ కార్యాలయంలో నిత్యావసర వస్తువులుతో కూడిన ప్యాకెట్‌లను సమకూర్చడం జరిగింది.

ఈకార్యక్రమంలో డివిజన్ జిల్లా కార్యదర్శి బి.రంగారెడ్డి, జె.వి.వి నాయకులు స్వరూప రెడ్డి, సి.ఐ.టి.యు నాయకులు ఎ.ఆవులయ్య మరియు గిద్దలూరు రాచర్ల మండలాలు యు.టి.యఫ్ బాధ్యులు, జె.వి.వి. సభ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రాచర్ల మండల శాఖ

కరోనాను ఎదుర్కోనేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన లాకౌట్ నేపధ్యంలో సామాజిక స్పృహ యు.టి.యఫ్ రాచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో రాచర్ల మండలం, పుల్లలచెరువు గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో (అంతా మట్టిరాళ్ళతో కూడిన కచ్చా రహదారి) చిన్న చిన్న పూరిగుడిసెలలో స్థిరనివాసం ఏర్పరుచుకొని జీవిస్తున్న 12మంది నిరుపేద చెంచు కుటుంబాలకు నిత్యావసర వస్తువులు (బియ్యం, నూనె, కందిపప్పు, కారం, చింతపండు, కందిబ్యాల్లు, ఉప్పు)లతో కూడిన ప్యాకెట్లును సమకూర్చడం జరిగినది. రాచర్ల మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు శ్రీ త్యాగరాజు గారు ముఖ్య అతిధిగా హాజరయిన ఈ కార్యక్రమంలో యు.టి.యఫ్ రాష్ట్ర నాయకులు శ్రీ పి.రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు గార్లు, మరియు రాచర్ల మండల శాఖ బాధ్యులు శాయన్న, జయచంద్రారెడ్డి, కృష్ణయ్య, ఖాసిం, మురళీ శ్రీధర్ రెడ్డి గర్లా మరియు ఉపాధ్యాయులు నారాయణరెడ్డి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు, రంగారెడ్డి, మురళి గార్లు పాల్గొన్నారు.



## కొమరోలు మండల శాఖ

యు.టి.యఫ్ కొమరోలు మండల శాఖ ఆధ్వర్యంలో తేది.25. 04.2020న శనివారం పారిశుధ్య కార్మికులు మరియు అత్యంత నిరుపేద కుటుంబాలు మండలంలో సర్వేద్వారా గుర్తించిన 54 కుటుంబాలకు 18రకాల నిత్యావసర సరుకులు ఒక్కొక్క కిట్టు రూ.1500 విలువ చేసేవి 54 పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యం.ఆర్.ఒ రాజా రమేష్, యం.డి.ఒ అర్ల గంగాధరరావు, యం.ఇ.ఒ కె.వెంకటేశ్వర్లు గార్లు పాల్గొన్నారు.

ముఖ్య అతిధిగా పాల్గొన్న యం.ఆర్.ఒ రాజా రమేష్ గారు మాట్లాడుతూ ఇటువంటి కష్ట సమయంలో నిరుపేదలను ఆదుకోవాలని యు.టి.యఫ్ ఆశయం గొప్పదని కొనియాడారు. యం.ఇ.ఓ మాట్లాడుతూ మండల యు.టి.యఫ్ శాఖ నిర్ణయం గొప్పదని, ఇటువంటి కార్యక్రమాలు యు.టి.యఫ్ కే సాధ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.వెంకటరెడ్డి, మరియు 30మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సహకరించిన అందరూ ఉపాధ్యాయలకు ప్రత్యేక ధన్యవాదాలు.



## బి.పేట మండల శాఖ

యు.టి.యఫ్ బి.పేట మండల శాఖ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు వితరణ కార్యక్రములో జిల్లా కార్యదర్శి ఐ.వి.రామిరెడ్డి, మండల శాఖ అధ్యక్షులు ఎ.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి యన్.మధుసూదన్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌కుమార్, కె.దర్గయ్య, కె.వై.వి.రమణయ్య, బి.పిచ్చిరెడ్డి, ఎం.పి.డి.ఓ కె.కవితచౌదరి, మండల విద్యాశాఖ అధికారి జె.వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్.యం కె.తిరుపతిరెడ్డి మరియు మండలంలో ఉన్న అందరూ 19మంది వి.ఎ.ఓలు ఇంకా 42మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### కంభం మండల శాఖ

యు.టి.యఫ్ రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు కరోన లాక్ డౌన్ సందర్భంగా ఇబ్బంది పడుతున్న 65మంది పారిశుద్య కార్మికులకు (కంభం, కందులాపురం, పంచాయితీ), తేది.25.04.20న నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంభం మండల విద్యాశాఖ అధికారి గారు మరియు కంభం, కందులాపురం ఎగ్జిక్యూటివ్ అధికారులు, స్పెషలాఫీసర్ గార్లు మండల యు.టి.యఫ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమానికి సహాయం చేసిన ఉపాధ్యాయ మిత్రులందరికి కంభం యు.టి.యఫ్ శాఖ తరపున ధన్యవాదాలు తెలుపుచున్నాము.



### అర్ధవీడు మండల శాఖ

యు.టి.యఫ్ జిల్లా శాఖ పిలుపు మేరకు కరోన లాక్‌డౌన్ వలన ఇబ్బంది పడుతున్న పేదవారికి 122కుటుంబాలకు నిత్యవసర సరుకులను యు.టి.యఫ్ అర్ధవీడు మండల శాఖ టాటా మ్యాజిక్ వాహనం ద్వారా సుమారు 200కి.మీలు ప్రయాణంచేసి నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. మండల అధ్యక్షులు కె.చలమారెడ్డి, ప్రధానకార్యదర్శి కె.సునీల్ కుమార్ మరియు యు.టి.యఫ్ నాయకులు బి.పిచ్చిరెడ్డి, ఐ.తిరుపతయ్య, ఎ.తిరుపతిరెడ్డి, కె.నారాయణరెడ్డి, బి.వెంకటరెడ్డి, డి.రాజకృష్ణ పాల్గొని విజవంతం చేయడం జరిగింది.




### చీరాల నగర శాఖ

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యా ఫెడరేషన్, రాష్ట్ర మరియు జిల్లా శాఖల పిలుపు మేరకు కరోనా లాక్ డౌన్ నేపధ్యంలో మనం చేపట్టిన బృహత్తర కార్యక్రమం అయిన పేదలకు బెస్తపాలెం, గాంధీనగర్ ప్రాంతంలో నిత్యావసర సరుకుల పంపిణీ మొదటి విడత కార్యక్రమంను తేది.08.04.2020నాడు చేయడం జరిగింది. ఇందులో సుమారు 100మంది కుటుంబాలకు మరియు 60మంది వ్యక్తిగతంగా పంపిణీ చసియున్నాము.

మరికొంత మంది రెండవ విడత పంపిణీ కార్యక్రమాన్ని నేడు అనగా 17.04.2020నాడు దండుబాట సమీపంలో ప్రకాష్ నగర్, మరియు యానదికాలనీలోని 53 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీచేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పి.సురేష్, షేక్.జానీబాషా, యస్.వి.సుబ్బారెడ్డి, బి.పిచ్చియ్య, సిహెచ్.వెలుగొండారెడ్డి, యన్.రాజేష్, యస్.డి. జానిబాషా గార్లు మరియు తదితరులు పాల్గొనిరి.



### మార్కాపురం నగర శాఖ

యు.టి.యఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మార్కాపురం పట్టణశాఖ మునిపల్ మరియు జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల నుండి 62వేల రూపాయలు విరాళాలు సేకరించి, కోవిడ్ – 19 లాక్ డౌన్ వలన పనులు లేక ఇబ్బందులు పడుతున్న 230మంది పేదకుటుంబాలకు నిత్యావసర వస్తువులు మరియు కూరగాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి, రాష్ట్ర మహిళా నాయకులు ఆర్.ఎం.ఝాన్సీపాల్, ఎం.ప్రేమమ్మ, జిల్లా కార్యదర్శి బి.శ్రీరాములు అతిధులుగా పాల్గొన్నారు.

పెద్దారావీడు మండల శాఖల అధ్యక్షులు పాపయ్య, ప్రధాన కార్యదర్శి వీరభద్రారెడ్డి, సీనియర్ నాయకులు బి.ప్రభాకర్, యు.వెంకటరావు, మార్కాపురం మండల శాఖ అధ్యక్షులు కె.శ్రీనివాసులు, ఎస్.రజనీకాంత్, మార్కాపురం పట్టణ శాఖ గౌరవాధ్యక్షులు కె.వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు టి.సత్యనారాయణరెడ్డి, జిల్లా మున్సిపల్ పాఠశాలల కన్వీనర్ ఎన్.యస్.ఎ.ఎల్ రవికుమార్, అధ్యక్షులు డి.వెంకటరెడ్డి, సహాధ్యక్షులు పి.ప్రసాద్, సహాధ్యక్షురాలు ఐ.బేబిరాణి, ప్రధాన కార్యదర్శి ఎన్.వీరకుమార్, కోశాధికారి ఎం.శ్రీనివాసనాయక్, పట్టణ శాఖ నాయకులు ఎ.శేషయోగయ్య, ఎస్.వెంకటేశ్వరరెడ్డి, పి.సురేష్ బాబు, డి.అబ్దుల్ రహీం, వి.అల్లూరయ్య, ఎం.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ఒంగోలు నగర శాఖ**

ఒక్కొక్క కుటుంబానికి రూ.500చొప్పున మొత్తం రూ.2,00,000లు విలువ గల నిత్యావసర సరుకులను పట్టణంలో పొతురాజు కాలనీ పేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి యు.టి.యఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు యస్.రవి, జిల్లా కోశాధికారి కె.లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శి కె.ప్రసాద్, ఒంగోలు పట్టణ కమిటీ గౌరవాధ్యక్షులు సిహెచ్.రమణ, అధ్యక్షులు బాలరాజు, మహిళాఅధ్యక్షురాలు గీత, కోశాధికారి ఏడుకొండలు, విశ్వనాధ్, శేషగిరి, హరి గార్లు పాల్గొన్నారు. అలాగే యు.టి.యఫ్ జిల్లా కార్యాలయంలో పనిచేయుచున్న కె.పి.మస్తాన్, జె.కోటి, వి.పద్మ వారికి ఒక్కొక్కరికీ రూ.500/-లు విలువైన నిత్యావసర సరుకులు మరియు రూ.500/-లు నగదు ఇవ్వడమైనది. జిల్లా కార్యదర్శి కె.వి.ప్రసాదు మరియు నగరశాఖ బాధ్యులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.



# మే డే ఉత్సవాలు



ప్రకాశం




కనిగిరి



గిద్దలూరు



మార్కాపురం



ఇంకొల్లు



త్రిపురాంతకం



కందుకూరు



దర్శి

# రామిరెడ్డి గారి 4వ వర్ధంతి కార్యక్రమాలు


ప్రకాశం


దర్శి


అద్దంకి


దొనకొండ


చీమకుర్తి



గిద్దలూరు


చీరాల


ఇంకొల్లు


కంభం


జె.పంగులూరు


కందుకూరు


మార్కాపురం



కనిగిరి


మార్టూరు



కారంచేడు


పి.సి పల్లి


పామూరు


పొదిలి


యస్.కొండ


త్రిపురాంతకం

ఏవిఎస్ వర్ధంతి కార్యక్రమ దృశ్యాలు


పొదిలి


కనిగిరి


కందుకూరు


మార్కాపూర్